# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 13-03-2024 సమయం : సాయంకాలం 6 గం. 10 ని.లు

## ముఖ్యాంశాలు

- సెమికండక్టర్ల తయారీలో భారత్ కీలక భూమిక పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
- రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తున్నామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.
- ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నాణ్యమైన మందులను అందిస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు.
- చేనేత కార్మికులకు ప్రతి ఏడాది నేతన్న నేస్తం పథకం ద్వారా 24 వేల రూపాయలను ఇస్తున్నామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు.

==============================

సెమికండక్టర్ల తయారీలో భారత్ 4.0తో పారిశ్రామికంగా అగ్ర స్థానంలో నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ రోజు గుజరాత్ నుంచి వర్చ్యువల్ విధానంలో సెమి కండక్టర్ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ సెమికండక్టర్ల ప్రాజెక్టులు యువతకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఉత్తర ఈశాన్య రాష్ట్రాలు దక్షిణ ఆసియా దేశాలతో సంబంధాలను బలోపేతం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. కోవిడ్ అనంతరం సప్లై చైన్ మార్కెట్ వైపు ప్రపంచం దృష్టి సారిస్తున్న సమయంలో భారత్ సెమీ కాండక్టర్ల తయారీకి నాయకత్వం వహిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని పేర్కొంటూ......

(వాయిస్ 38 సెకన్లు)

==============================

సమాజంలోని అణగారిన వర్గాలకు రుణసహాయం అందించడం కోసం 'ప్రధాన్ మంత్రి సామాజిక్ ఉత్థాన్, రోజ్‌గార్ అధారిత్ జనకళ్యాణ్' (PM-SURAJ) జాతీయ పోర్టల్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ప్రధాని

దృశ్యమాధ్యమం ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెనుకబడిన వర్గాల నుండి లక్ష మంది పారిశ్రామిక వేత్తలకు రుణ సహాయాన్ని అందించనున్నారు.

==================================

రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తున్నామని రాష్ట్ర విద్యుత్, అటవీ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని వాకాడులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను మంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.

==================================

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నాణ్యమైన మందులను అందించడం జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ రోజు తూర్పు గోదావరి జిల్లా హుకుంపేట గ్రామంలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ జనఔషధి కేంద్రంలో తక్కువ ధరలకే మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.

విరామం

==================================

చేనేత కుటుంబాల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈరోజు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మడమనూరు గ్రామంలో చేనేత కుటుంబాలకు మగ్గాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చేనేత కార్మికులకు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా నేతన్న నేస్తం పథకం ద్వారా 24 వేల రూపాయలను అందిస్తున్నామన్నారు.

==================================

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని గిరిజనులకు ఆధునిక వ్యవసాయ పద్ధతిలో శిక్షణ ఇస్తున్నట్టు డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ తోలేటి జానకిరామ్ తెలిపారు. నమో డ్రోన్ దీదీ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో రైతులకు రాయితీపై డ్రోన్ ను సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సమన్వయ కర్త డాక్టర్ కల్పనతో కలిసి ఉపకులపతి ఈరోజు రైతులకు సర్టిఫికెట్లతో పాటు సేంద్రియ ఎరువులు, స్ప్రేయర్లను పంపిణీ చేశారు. గిరిజనులు ఆకాశాణితో ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేసారు.

(వాయిస్ 22 సెకన్లు)

==================================

హస్తకళా ఉత్పత్తులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడంతో పాటు నైపుణ్యం కలిగిన వృత్తి కళాకారులకు అన్ని విధాలా సహకారం అందించాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. "పి.ఎం.సురాజ్" జాతీయ పోర్టల్ ను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా ఈరోజు ప్రారంభించారు. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలోని కస్తూరిబా కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. హస్త కళాకారులు.. తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. వాటి తయారీ విధానాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు.

==================================

చిత్తూరు కలెక్టరేట్ లో బి.సి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య పాల్గొని కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కవయిత్రి మొల్ల రామాయణాన్ని అతి సులువైన, సరళమైన పదాలతో రచించారని తెలిపారు. ఆమె రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని అన్నారు.

================================

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. వాంబేకాలనీలో 2 కోట్ల రూపాయలతో మినీ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు ఈ రోజు రాజ్యసభ సభ్యులు కేశినేని నానితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు.

================================

ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల చివరి రోజు వరకు ఓటరు నమోదుకు ఫారం-6 సమర్పించవచ్చని పార్వతీపురం మన్యం జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్ శోబిక తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ రోజు ఎన్నికల సంబంధిత అంశాల పట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

================================

విజయనగరం జిల్లా జేఎన్టీయూ విశ్వ విద్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ భవనాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఈ రోజు పరిశీలించారు. స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటుకు అనువైన గదులను గుర్తించారు. రిసెప్షన్ కౌంటర్లు, పార్కింగ్ ఏర్పాట్లుపైనా విశ్వ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీకుమార్, ఇతర అధికారులతో కలెక్టర్ చర్చించారు.

================================

గత నాలుగేళ్ల గా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని శ్రీ సత్యసాయి జిల్లా కదిరి శాసనసభ్యులు పివి సిద్దారెడ్డి తెలిపారు. ఈరోజు ఆయన తనకల్లు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నూతన సచివాలయం, ఆర్.బి.కె, వెల్నెస్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన  లబ్దిదారులకు  ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

================================
================================